# విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము

**పత్రికా ప్రకటన** **తేది.21.08-2018.**

**<u>భవానీపురం పి.ఎస్‌లో నమోదైన వేరు వేరు రోడ్డు ప్రమాదం కేసులలో జరిమాన</u>**

విజయవాడ నగర పోలీస్ కమీషనరేట్‌లోని భవానీపురం పోలీస్‌స్టేషన్ పరిధిలో నమోదైన **క్రైం.నెంబర్స్. 531/2018 మరియు 520/2018 సెక్షన్ 279 ఐ.పి.సి** కేసులో నిందితులు అయిన 1) తూర్పుగోదావరి జిల్లా, సకినేటిపల్లికి చెందిన తిరుమల రామ మనికంఠ(21), 2) విజయవాడ, వై.ఎస్.ఆర్ కాలనీకి చెందిన వేముల దుర్గారావు (22)లకు ది.21.08.2018న 1వ స్పెషల్ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ కోర్టులో నేరం ఒప్పున్నందున నిందితులిద్దరికి ఒక్కోక్కరికి రూ.500/- చోప్పున జరిమాని విధిస్తూ తీర్పునివ్వడం జరిగింది.

విచారణలో... హైదకాబాద్‌కు చెందిన శ్రీ విజయ్ కుమార్ విజయవాడ లోని పద్మా హర్షవర్థన్ రెడ్డి గారి వద్ద కారు డ్రైవర్‌గా పనిచేయు చుండగా ది.15.08.2018వ తేది మధ్యహ్నం 2 గంటల సమయంలో లోటస్ నుండి టిఎస్08ఎఫ్‌యు2547 నెంబరు గల కారులో సితారా సెటర్ వైపుగా వెళ్ళు తుండగా మార్గమధ్యలో స్వరంగం దాటిన తరువాత వారి కారుకు వెనుక వస్తున్న ఎపి05టిఇ3146 నెంబరు గల బలెరో గూడ్సు వాహనం నడుపుతున్న తిరుమల రామ మనికంఠ అతి వేగంగా అజాగ్రత్తగా నడిపి కారును డీకొట్టగా వారి కారుకు వెనుకువైపును పూర్తిగా డ్యామేజ్ అయ్యి ప్రమాదానికి కారకుడైనాడు.

మరో కేసులో డిప్యుటీ అసిస్టెంట్ కమీషనర్‌గా పనిచేస్తున విజయవాడ, పటమట, ఎన్.ఎస్.ఆర్ కాలనీకి చెందిన గద్దె సురేష్(43) ది.09.08.2018వ తేది పై అధికారుల ఉతర్వుల మేరకు సాయంత్రం 8.00 గంటల నుండి మరుసటి రోజు అనగా ది.10.08.2018వ తేది ఉదయం 8.00 గంటల వరకు కేసరి టాల్ ప్లాజా వద్ద వాహనాలు తనికీ చేసి ఎటువంటి రికార్డు లేనటువంటి రెండు లారీలను సీజ్ చేసి వాటిని విజయవాడ, గుణదలలోని ఆఫీసుకు తరలిస్తుండగా మార్గమధ్యలో వారికి వెనుక వైపున వస్తున్న ఎపి37ఎక్స్4766 నెంబరుగల టిప్పర్ లారీని నడుపుతున్న విజయవాడ, వై.ఎస్.ఆర్ కాలనీకి చెందిన వేముల దుర్గారావు(22) అతి వేగంగా అజాగ్రత్తగా లారీని నడిపి ముందు వెళ్ళుతున్న లారీని డీకొట్టి లారీ ప్రమాదానికి కారకుడైనాడు.

ఈ క్రమంలో భాదితులు ఇచ్చిన ఫిర్యాదుల మేరకు భవానీపురం పోలీస్‌స్టేషన్ కేసులు నమోదు చేసి, దర్యాప్తు చేసి పై నిందితులిద్దరిని అరెస్ట్ చేయడం జరిగింది.

దర్యాప్తులో భాగంగా నిందితులైన 1) తూర్పుగోదావరి జిల్లా, సకినేటిపల్లికి చెందిన తిరుమల రామ మనికంఠ(21), 2) విజయవాడ, వై.ఎస్.ఆర్ కాలనీకి చెందిన వేముల దుర్గారావు (22)పై కేసు నిరూపించ బడటంతో, 1వ స్పెషల్ మెట్రోపాలిటన్ మోజిస్ట్రేట్ కోర్టు జడ్జి జానకీరామయ్య గారు, ఈ రోజు అనగా ది.21.08.2018న నిందితులిద్దరికి ఒక్కోక్కరికి రూ.500/- చోప్పున జరిమాని విధిస్తూ తీర్పునివ్వడం జరిగింది.

---xx---